వాడవాడలా బీఆర్ఎస్ ప్రచారం

చౌటుప్పల్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న పీఏసీఎస్ చైర్మన్

చౌటుప్పల రూరల్ : దేవలమ్మనాగారంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చౌటుప్పల్, నవంబర్ 6 : అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ఉధృతం చేసింది. గ్రామంలోని వాడవాడలా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రచారం చేస్తున్నది. చౌటుప్పల్ మున్సిపాలిటీపరిధిలోని 32వ బూత్‌లో పీఏసీఎస్ చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణకేంద్రంలో సీసీరోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుకు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చేసిన కృషిని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో 17వ వార్డు అధ్యక్షుడు చింతల మహిపాల్ రెడ్డి, నాయకులు పల్లె భగవంతరెడ్డి, కలెట్ల నాగరాజు, ఎండీ హఫీజ్, అమర్, అబ్బాస్, ఇస్మాయిల్, ఈశ్వర్ పాల్గొన్నారు.

చౌటుప్పల్‌రూరల్ : మండలంలోని దేవలమ్మనాగారం గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మునుగోడు అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమైందన్నారు. కార్యక్రమంలోఉప సర్పంచ్ హరిక విజయకుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సీతారామ ఆలయ చైర్మన్ తోర్పునూరి బాలరాజు, వార్డు సభ్యుడు మల్కాపురం లింగస్వామి, నాయకులు ఏసూరి నర్సింహ, సుక్కయాదయ్య, బొమ్మ కిష్టయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వం పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

మునుగోడు : మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ పోలగోని విజయలక్ష్మీసైదులుగౌడ్ ఉకొండి గ్రామంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులను గురించి వివరించారు. కార్యక్రమంలో ఆ గ్రామంలోని బీఆర్ఎస్ నాయకులు మేడి చంద్రస్వామి, బొడ్డుపల్లి లింగయ్య, సిద్దగోని రవి,గంధం లింగస్వామి, బోయపల్లి రవి, బోయపల్లి దశరథ, నిమ్మల నాగరాజు, పోలగోని నరేందర్, నకిరికంటి వెంకన్న, గురజాల శ్రవణ్, నకిరేకంటి సాయి, సిద్దగోని నరేశ్ బత్తుల సైదులు, చందపాక రామకృష్ణ పాల్గొన్నారు.

మర్రిగూడ : బీఆర్ఎస్ మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలిపించాలని మండలంలోని తమ్మడపల్లిలో ఎంపీటీసీ గండికోట రాజమణీహరికృష్ణ, గ్రామశాఖ అధ్యక్షుడు కొట్టం శివ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మేనిఫెస్టో,ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కూసుకుంట్లతోనే అభివృద్ధి కొనసాగుతుందని వెల్లడించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అయిలి లక్ష్మీనర్సింహా గౌడ్ బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు, యంజాల యాదగిరి, ప్రధాన కార్యదర్శి కాసోజు వెంకటాచారి, నాయకులు చల్ల వెంకటేశ్, గండికోట శ్రీరాములు, కొట్టం కొండయ్య, మల్‌రెడ్డి నర్సింహా రెడ్డి, గండికోట రమేశ్, నాగిళ్ల ఫకీర, డే రంగుల రామానుజన్, యంజాల అనిల్, గణేశ్, జిల్లా మహేశ్, సత్తయ్య పాల్గొన్నారు.

మర్రిగూడ : తమ్మడపల్లిలో ఓటర్లకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మునుగోడు : ఊకొండి ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చండూరులో మూడో రోజు నామినేషన్లు

చండూరు, నవంబర్ 6: మునుగోడు నియోజకవర్గంలో సోమవారం మూడో రోజు ముగ్గురు నామినేషన్లు దాఖలు చేశారు. ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు కాగా ఒకరు సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి కర్నాటి వెంకటయ్య రెండో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా కిన్నెర యాదయ్య,నర్రి స్వామి నామినేషన్లు చండూరులో ఎన్నికల రిటర్నింగ్ అధికారి దామోదర్ రావుకు అందజేశారు. ఇప్పటి 11 నామినేషన్లు ధాఖలు కాగా ఇందులో ఇద్దరు వ్యక్తులు 2 సెట్ల చొప్పున నామినేషన్ దాఖలు చేశారు.

ముదిరాజ్ సంఘం కొత్త కార్యవర్గం

చౌటుప్పల్, నవంబర్ 5: చౌటుప్పల్ పట్టణ ముదిరాజ్ సంఘం కొత్త కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. ఆ సంఘం అధ్యక్షుడిగా అన్నమోని గోవిందరాజు, గౌరవ అధ్యక్షుడిగా పల్చం రాములు, గౌరవ సలహాదారులుగా దేశగాని సత్యనారాయణ, పాశం వెంకయ్య, ఎలమోని శ్రీనివాస్, బొబ్బిళ్ల రాములు, బుంగపట్ల కృష్ణా, ఉపాధ్యక్షులుగా బొబ్బిళ్ల కాళేశ్వర్, గొడుగు శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా బొబ్బిళ్ల శ్రీరాములు వ్యవహరించారు.

జైలు సిబ్బంది బాధ్యతాయుతంగా ఉండాలి

- జైళ్ల శాఖ డీఐజీ శ్రీనివాస్

నీలగిరి, నవంబర్ 6 : ఖైదీల పట్ల జైలు సిబ్బంది బాధ్యతాయుతంగా కలిగి ఉండాలని, వారిలో మార్పులకు కృషి చేయాలని జైళ్ల శాఖ డీఐజీ డాక్టర్ శ్రీనివాసులు సూచించారు. జిల్లా జైలు కారగారాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖైదీలకు పెడుతున్న ఆహారాన్ని తనిఖీ చేసి ఖైదీలతో మాట్లాడారు. వారి యోగాక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న సేవలు, సౌకర్యాలు ఇతర విషయాలపై ఆరా తీశారు. జైలు పరిసరాలను పరిశీలించిన ఆయన జైలు సూపరి ంటెండెంట్‌కు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఖైదీల్లో మార్పులు తీసుకవచ్చేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. ఆయన వెంట జైలు సూపరింటెండెంట్ దేవ్లా నాయక్, జైలర్ జనార్దన్‌రెడ్డి, డీఎస్పీ శోభన్‌బాబు, సిబ్బంది తేలు రామలింగయ్య ఉన్నారు.

ఎన్‌సీటీఈ సభ్యుడు శంకర్‌కు సన్మానం

రామగిరి, నవంబర్ 6: నేషనల్ కౌన్సిల్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్(ఎన్‌సీటీఈ)-న్యూఢిల్లీ సౌత్ రీజియన్ సభ్యుడిగా ఓయూ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పారేపల్లి శంకర్ ఇటీవల రెండో సారి నియామకయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో రాష్ట్ర ఎంఈడీ, బీఈడీ, డీఈడీ ప్రైవేట్ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ సమక్షంలో సోమవారం కలిశారు. ఈ సందర్భంగా నల్లగొండలోని డీవీఎం విద్యా సంస్థల అధినేత దొడ్డ శాంతికుమార్ ఆధ్వర్యంలో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉమ్మడి నల్లగొండ జిల్లా నిర్వాహకులు డాక్టర్ రాందాస్, ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

ముదిరాజ్ బిడ్డలు బీఆర్ఎస్ వైపే

- సీఎం కేసీఆర్ పాలనలోనే అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు
- ఎమ్మెల్సీ బండ ప్రకాశ్ ముదిరాజ్
- విపక్షాలకు ఓటుతో బుద్ధి చెప్పాలి : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
- భువనగిరిలో ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 6 : ముదిరాజులంతా ఏకతాటిపైకి వచ్చి బీఆర్ఎస్ పార్టీకి పూర్తి మద్దత్తునందించాలని ఎమ్మెల్సీ బండ ప్రకాష్‌ముదిరాజ్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణ పరిధిలోని ఏకే ప్యాలెస్‌లో నిర్వహించిన ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో భువనగిరి నియోజకర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ కొలుపుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, మాజీ చైర్మన్ పెంట నర్సింహ, కొలుపుల అమర్‌నాథ్, కౌన్సిలర్లు, ముదిరాజులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి : చింతల

బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం సమగ్రాభివృద్ధి సాధించిందని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి నాయకత్వంలో ప్రతి ఒక్కరూ పనిచేసి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ప్రభుత్వం ముదిరాజుల సంక్షేమానికి ఎంతో చేసిందని గుర్తుచేశారు.

ముదిరాజులకు అండగా ఉంటా

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

రానున్న రోజుల్లో భువనగిరి ప్రాంతంలోని ముదిరాజుల అభ్యున్నతికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. అన్ని వర్గాలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలకు రూపకల్పన చేశారని తెలిపారు. మూడోసారి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. గతానికి భిన్నంగా భువనగిరి ప్రాంతం అభివృద్ధిలో అగ్రగామిగా మారిందని, ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో అన్నిరంగాల్లో ముందుకుసాగుతుందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ప్రతిపక్షాల పార్టీల అభ్యర్థులకు డిపాజిట్‌లు దక్కకుండా చేయాలని కోరారు.

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ముదిరాజులు

అభివృద్ధి నిరోధకులకు బుద్ధి చెప్పాలి

నారాయణపురం : బీజేపీ నాయకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

మర్రిగూడ, నవంబర్ 6: రానున్న ఎన్నికల్లో అభివృద్ధి నిరోధకులకు బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని ఎరగండ్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన 25 కుటుంబాల నాయకులు సోమవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి ఆయన పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడులో ఈసారి కూడా గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రాజగోపాల్ రెడ్డికి వ్యాపారాలు తప్ప ప్రజల క్షేమం పట్టని ఆయనకు ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్,ఎంపీటీసీ గండికోట రాజమణిహరి కృష్ణ,బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ముద్దం శ్రీనివాస్ గౌడ్, వల్లంల సంతోష్ యాదవ్, నాయకులు పుప్పాల యాదయ్య, ఏడుదొడ్ల కృష్ణారెడ్డి, మెరుగు మురళి, వనపర్తి వెంకటయ్య, చింతకుంట్ల రాంరెడ్డి, వెంకటయ్య పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురంలో..

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని బడితండాకు చెందిన 10 బీజేపీ కుటుంబాలు వైస్ ఎంపీపీ ఆంగోతు రాజు నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కార్యక్రమంలో సర్పంచ్ జక్కర్తి పాపయ్య, రమేష్,రాజేష్ పాల్గొన్నారు.